
కథలాపూర్: దూలూర్‌లో బీడీ కార్మికులను ఓటు అడుతున్న బీఆర్ఎస్ నాయకులు


మేడిపల్లి: మోత్కురావుపేటలో జడ్పీ ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు

# ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

**బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు**

వేములవాడ రూరల్, నవంబర్ 5 : బీఆర్ఎస్ మూడో సారి అధికారంలోకి రావాలని, వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. లింగంపల్లిలో సెస్ డైరెక్టర్ ఆకుల దేవ రాజంఇంటింటా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు అభ్యర్థించారు. చీర్లవంక, ఆరెపల్లి, చంద్రగిరి, నూకలమర్రి గ్రామాల్లో జోరుగా ప్రచారం చేశారు. నాగయ్యపల్లిలో యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ సర్పంచులు ఊరడి రాంరెడ్డి, సుమన్, ఎంపీటీసీ గాలిపెల్లి స్వామి, దేవరాజు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు ఇటిక్యాల రాజు, మల్లేశం, నరేశ్, లచ్చిరెడ్డి, నరేశ్, కనకయ్య ఉన్నారు.

**ఇంటి పార్టీని గెలుపించుకుందాం**

వేములవాడ, నవంబర్ 5: 60 ఇంటి పార్టీ బీఆర్ఎస్‌ను గెలిపించుకుందామని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 7,8,21 వార్డుల్లో ఆయన ఇంటింటా ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో కరెంటుకు అరి గోసపడ్డామని, అది మళ్లీ కొని తెచ్చుకుందామా అని అడిగారు. తొమ్మిదిన్నర సంవత్సరాల్లో అభివృద్ధి ,సంక్షేమే ధ్యేయంగా పనిచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కారు గుర్తుపై ఓటు వేసి మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తే రాజన్న సేవతో పాటు ఈ ప్రాంత ప్రజల సేవ కూడా చేసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థం మాధవి, వార్డు కౌన్సిలర్లు జోగిని శంకర్, కందుల శ్రీలత, నరాల శేఖర్, పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, కౌన్సిలర్ మారం కుమార్, నాయకులు రామతీర్థపు రాజు, పొలాస నరేందర్, కందుల క్రాంతి, కనకయ్య, మల్లేశం, గోపు బాలరాజు, దశరథం, అశోక్, దేవరాజు, భాస్కర్, రమేశ్ ఉన్నారు.

**చల్మెడ కూతురు నివేదిత ప్రచారం**

కోనరావుపేట, నవంబర్ 5: మండలంలోని ధర్మారం, నాగారంలో చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నివేదిత ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. మల్కపేట వాస్తవ్యులుగా ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేరాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని వివరించారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచులు ఆరె లత, గున్నాల అరుణ, బాస లావణ్య, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు చీటి సంధ్య, మాజీ ఎంపీపీ మ్యాకల రజిని, నేతలు ఆరె మహేందర్, నాగరాజు పాల్గొన్నారు. మామిడిపల్లిలో చల్మెడకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ప్రచారం నిర్వహించారు. కుల సంఘాల నాయకుల దగ్గరకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇక్కడ గ్రామాధ్యక్షుడు జవ్వాజి మల్లయ్యగౌడ్, నేతలు పన్నా లక్ష్మారెడ్డి, తీపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తీపిరెడ్డి లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, అన్నాడి శ్రీనివాస్‌రెడ్డి, హుస్సేన్, జూకొంటి రమేశ్ ఉన్నారు. మల్కపేటలో అడ్వొకేట్ జవ్వాజి ప్రసాద్‌గౌడ్ చల్మెడ భారీ మెజార్టీతో గెలువాలని గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు.

**చందుర్తిలో..**

చందుర్తి,నవంబర్ 5: మండలంలోని మూడపల్లి, ఆశిరెడ్డిపల్లి, బండపల్లి లో చల్మెడ లక్ష్మీనరసింహారావు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు కుల సంఘాల మద్దతు కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తించి మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఇక్కడ రైతుబంధు సమితి డైరెక్టర్ బొప్పు వెంకన్న, మాజీ సర్పంచులు సంటి బాబురావు, జువ్వాడి అనిల్ రావు, ఉపసర్పంచ్ పుల్కం రవి, గ్రామాధ్యక్షుడు వట్టిమల్ల లక్ష్మణ్, నాయకులు బద్దం బాపురెడ్డి, గోలి రాంరెడ్డి, నక్క లక్ష్మణ్, నేతికుంట అనిల్, కట్కూరి ఏలియా, చిలుక రమేశ్, కట్కూరి శంకర్, వెంకటరెడ్డి ఉన్నారు.

**అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యం**

మేడిపల్లి, నవంబర్ 5 : అన్ని వర్గాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యమని జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్ రావు పేర్కొన్నారు. భీమారం మండలం వెంకట్రావుపేట, లింగంపేట, మోత్కురావుపేట, రాజలింగంపేటలో ఆదివారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా కారు గుర్తుపై ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోపాటు మ్యానిఫెస్టోలో గల పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి చల్మెడ లక్ష్మీనరసింహారావును గెలిపించాలని కోరారు. వెంకట్రావుపేట చర్చిలో ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, సర్పంచ్ గాజోజి చారి, ఎంపీటీసీ సుధవేని లక్ష్మి- భూమేశ్‌గౌడ్ దంపతులు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదగిరి రమ్య- ఆదిరెడ్డి దంపతులు, రైతు బంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు కాటిపెల్లి శ్రీపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కానుగంటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, మాజీ సర్పంచులు అంగడి ఆనంద్ కుమార్, లోలపు రాజరెడ్డి, నాయకులు కంచి శంకర్, నెల్లుట్ల ప్రభాకర్, బీ దీపక్ పాల్గొన్నారు.

**గంభీర్‌పూర్‌లో ఎంపీపీ జవ్వాజి రేవతి**

కథలాపూర్, నవంబర్ 5: గంభీర్‌పూర్‌లో ఎంపీపీ జవ్వాజి రేవతి ఆధ్వర్యంలో అన్ని కులసంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. పోతారం, దుంపేట, దూలూర్, కథలాపూర్, కలికోట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటు వేసి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, బూత్ కమిటీల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు మద్దతుగా తీర్మానాలు


ఊట్‌పల్లిలో బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న గంగపుత్ర సంఘం సభ్యులు, పాల్గొన్న బాపురెడ్డి

కథలాపూర్, నవంబర్ 5: మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కుల సంఘాలు బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ఆదివారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో దుంపేట గ్రామంలో గుడేటి కాపు సంఘం-2 సభ్యులు, శివకంత మాల సంఘం సభ్యులు, ఊట్‌పల్లిలో గంగపుత్ర సంఘం సభ్యులు తీర్మాణం చేశాయి. కారు గుర్తుకే ఓటు వేస్తామని, వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కులసంఘాల సభ్యులు తీర్మాణంలో పేర్కొన్నారు. అనంతరం ఊట్‌పల్లి యంగ్ మెన్ సొసైటీ సభ్యులు, కథలాపూర్ యాదవ సంఘం సభ్యులు బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, గుండారపు గంగాధర్, సర్పంచులు అంబటి లత, పురుషోత్తం, గజ్జెల స్వామి, ఎంపీటీసీ మల్యాల రమేశ్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, జెల్ల వేణుగోపాల్‌యాదవ్, భూపెల్లి రాకేశ్, తోట లింగం, అల్లకట్ల శ్రీనివాస్, దండిగా స్వామి, అంబటి నాగార్జున, సబ్బని గంగు, గడ్డం జీవన్ రెడ్డి, కల్లెడ శంకర్, ముస్కూరి కిరణ్, రాపెల్లి గంగారాం, రాచర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన మాలసంఘం సభ్యులు**

దుంపేట గ్రామానికి చెందిన శివకంత మాల సంఘం సభ్యులు సుమారు 15 మంది మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బాపురెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు సంఘం సభ్యులు తెలిపారు. కారు గుర్తుకే ఓటు వేస్తామని, చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కుల సంఘాల సభ్యులు పేర్కొన్నారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన లోక బాపురెడ్డి**

ఊట్‌పల్లి గ్రామానికి చెందిన బండ మల్లయ్య తల్లి మల్లవ్వ ఇటీవలే మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ గజ్జెల స్వామి, మాజీ సర్పంచ్ రాపెల్లి గంగారాం, రాచర్ల రవి ఉన్నారు.

## సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం


సీఎం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న రాజు దంపతులు

సిరిసిల్ల టౌన్, నవంబర్ 5: జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి అన్నల్‌దాస్ రాజు, అరుణ దంపతులు ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 19న జరగనున్న తమ కూతురు శ్రీనిత వివాహానికి రావాలని కోరుతూ పెండ్లి పత్రికను అందజేశారు. ఆయన వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం అండ


మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

వేములవాడ, నవంబర్ 5: రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు. ఆదివారం వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు నివాసంలో జరిగిన మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమావేశంలో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులకు రూ.400 కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. భూమిలేని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ కేసీఆర్ బీమా పథకాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం చల్మెడ నరసింహారావు మాట్లాడుతూ పిల్లల ఆకలి తీర్చే దయగల తల్లులు మధ్యాహ్న భోజన వంట కార్మికులని కొనియాడారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ కార్మిక విభాగం ఇన్‌చార్జి రూప్ సింగ్, వంట కార్మికుల సంఘం నాయకులు బాబాయమ్మ, మంజుల ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోనరావుపేట, నవంబర్ 5: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సీఈవో రాజేశం సూచించారు. ఆదివారం కొలనూర్ సింగిల్ విండో పరిధిలో పల్లిమక్త, ధర్మారం, కొలనూర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. వరిధాన్యం క్వింటాలుకు రూ.2203 మద్దతు ధర కల్పిస్తుందన్నారు. సిబ్బంది ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ నిర్ధారణ పరీక్షలు

వేములవాడ, నవంబర్ 5: వేములవాడ పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో ఆదివారం షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు అధ్యక్షుడు మారం కుమార్ తెలిపారు. వైద్యులు 120 మందికి పరీక్షలు నిర్వహించి జాగ్రత్తలు సూచించారన్నారు. కార్యక్రమంలో వైద్యుడు నాగ రమేశ్, లయన్స్ క్లబ్ సభ్యులు తీగల వెంకటేశ్వరరావు, గడప రఘుపతిరావు, సామవీర రమణయ్య, నేరెళ్ల తిరుమల గౌడ్ ఉన్నారు.

## కేంద్ర బలగాల కవాతు

వేములవాడ, నవంబర్ 5: వేములవాడ పురవీధుల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు, ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా పోలీస్ బలగాలతో కలిసి పట్టణంలో కవాతు నిర్వహించామని తెలిపారు. ఇక్కడ పట్టణ సీఐ కరుణాకర్, ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, కేంద్ర బలగాలు ఉన్నాయి.

## ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వాహనం తనిఖీ

బోయినపల్లి, నవంబర్ 5: వెంకట్రావుపల్లి వద్ద ఆదివారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వాహనాన్ని ఎస్ఐ మహేందర్ తనిఖీ చేశారు. మాన్వాడ, మల్లాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో ఆయన వాహనం ఆపి తనిఖీ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్‌రావు, ప్రేమ్‌సాగర్‌రావు ఉన్నారు.